# నేటి ప్రస్థానం

తెలుగు దిన పత్రిక

APTEL/2013/54506



## రిపోర్టర్స్ కావలెను

నిజాలు నిర్భయంగా రాసే సత్తా ఉండి.. ఎలాంటి భయం.. పక్షపాతం అన్నది లేకుండా ఉన్నది ఉన్నట్లు రాయగలిగే రిపోర్టర్లు కావలెను. మీలో ఈ సత్తా ఉంటే కింది నెంబర్లకు రెజ్యుమో పంపండి.

95150 34555

84979 20544



హైదరాబాద్ | మంగళవారం, 10 జూన్ 2025 | సంపుటి: 12 | సంచిక: 87 | పేజీలు: 4 | వెల: రూ.6:50 | Published from Telangana, Andhra Pradesh | Mail: @gmail.com


# కమిటీలో 27 మంది ఉపాధ్యక్షులు

## 69 మంది ప్రధాన కార్యదర్శులు

- టీపీసీసీ నూతన కార్యవర్గం ఖరారు
- ఢిల్లీ నుంచి అధికారిక ప్రకటన విడుదల
- పలువురికి కీలక బాధ్యతలు అపాగింత

హైదరాబాద్,జూన్9(నేటిప్రస్థానం): తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) నూతన కార్యవర్గాన్ని ఏఐసీసీ సోమవారం ప్రకటించింది. ఈ మేరకు ఢిల్లీ నుంచి అధికారిక ప్రకటన వెలువడింది. నూతన కమిటీలో పలువురు సీనియర్లు, యువ నాయకులతో పాటు ప్రస్తుత ప్రజాప్రతినిధులకు కూడా కీలక బాధ్యతలు అప్పగించారు.కొత్తగా ఏర్పాటు చేసిన ఈ టీపీసీసీ కార్యవర్గంలో మొత్తం 27 మందిని ఉపాధ్యక్షులుగా నియమించినట్లు ఏఐసీసీ తన ప్రకటనలో స్పష్టం చేసింది. వీరిలో పార్లమెంట్ సభ్యులు (ఎంపీ) రఘువీర్‌రెడ్డి, శాసనసభ్యులు (ఎమ్మెల్యేలు) నాయిని రాజేందర్‌రెడ్డి, వి. వంశీ కృష్ణ ఉన్నారు. అదేవిధంగా, శాసనమండలి సభ్యులు (ఎమ్మెల్సీలు) బల్మూరి వెంకట్‌తో పాటు సీనియర్ నేత, మాజీ మంత్రి బసవరాజు సారయ్య కూడా ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు.టీపీసీసీ కార్యకలాపాలను క్షేత్రస్థాయిలో మరింత విస్తృతం చేసేందుకు 69 మందిని ప్రధాన కార్యదర్శులుగా కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపిక చేసింది. ఈ జాబితాలో కూడా పలువురు శాసనసభ్యులకు ప్రాధాన్యత ఇచ్చింది. ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన వారిలో ఎమ్మెల్యేలు వేద్మ బొజ్జు, పర్ణికారెడ్డి, మట్టా రాఘమయి తదితరులు ఉన్నారు.



## సీఎం రేవంత్‌ను కలిసిన అడ్లూరి, రామచంద్రనాయక్

హైదరాబాద్,జూన్9(నేటిప్రస్థానం): కొత్తగా రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అడ్లూరి లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు మంత్రిర్గంలో చోటు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సిఎం కూడా అఆయనను అభినందించారు. అడ్లూరి ధర్మపురి నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నారు. అలాగే శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా నియమితులైన నేపథ్యంలో జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే రామచంద్ర నాయక్ మర్యాదపూర్వకంగా కలిసారు. తనకు ఉన్నత పదవిలో అవాకాం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రుల శాఖల మార్పు!?

**శాఖల కేటాయింపుపై కసరత్తు**

- శాఖల పునర్వ్యవస్తీకరణ కూడా చేపట్టే అవకాశం
- అసమ్మతి రాగాన్ని అధిష్టానం ముందుంచే యత్నం
- అధిష్టానం పెద్దల అనుమతి కోసం ఢిల్లీకి సీఎం

హైదరాబాద్,జూన్9(నేటిప్రస్థానం): మంత్రివర్గ విస్తరణ చేసినా వారికి శాఖల కేటాయింపు కోసం మరోమారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పెద్దలను కలువనున్నారు. సొంతంగా శాఖల కేటాయింపు చేసుకునే స్వేచ్ఛ కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రులకు లేదు. అందుకే రాహుల్ బృందాన్ని కలిసి చర్చించాల్సి ఉంది. ఈ క్రమంలో కొత్తగా కేబినెట్‌లోకి తీసుకున్న మంత్రుల శాఖల కేటాయింపుపై ఆయన అధిష్టానంతో చర్చించనున్నట్లు సమాచారం. ఇందుకోసం సిఎం ఢిల్లీ పర్యటన అనివార్యం అయ్యింది. అలాగే పార్టీ కార్యవర్గ విస్తరణపై చర్చించనున్నట్లు తెలియవచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై భారీ బహిరంగ సభలు పెట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. దీనికి సంబంధించి మిగతా 2లో..

# అలకలు.. బుజ్జగింపులు..

- కేబినెట్ విస్తరణలో పదవుల లొల్లి..
- పదవి ఆశించి భంగపడ్డ నేతలు
- బుజ్జగించేందుకు హైకమాండ్ పావులు
- అలకబూనిన ఆది శ్రీనివాస్..
- మల్‌రెడ్డికి బుజ్జగింపులు
- పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు
- సుదర్శన్ రెడ్డి అనుచరుల రాజీనామా
- నేడు బోధన్ బంద్‌కు పిలుపు

హైదరాబాద్,జూన్9 (నేటిప్రస్థానం): తెలంగాణలో కేబినెట్ విస్తరణలో హైకమాండ్‌కు మరో తలనొప్పి తెచ్చిపెట్టింది. మంత్రి పదవి దక్కిన వాళ్ళు ఆనందం వ్యక్తం చేస్తుండగా, పదవి ఆశించి భంగపడ్డ నేతలు అక్కడక్కడ మిగతా 3లో..

## బస్ పాస్‌దారుకుల ఆర్టీసీ షాక్

**భారీగా పెరిగిన పాస్ ధరలు**

హైదరాబాద్,జూన్9 (నేటిప్రస్థానం): ప్రయాణికులకు తెలంగాణ ఆర్టీసీ బిగ్ షాక్ ఇచ్చింది. బస్ పాస్ ఛార్జీలను పెంచింది. బస్ పాస్ ఛార్జీలను 20 శాతం మేర పెంచుతూ టీజీఎస్ఆర్టీసీ మిగతా 2లో..

## కొత్తగా విధించిన 10శాతం సుంకాన్ని తగ్గించాలి

**అమెరికాతో చర్చల సందర్భంగా భారత్ డిమాండ్**

న్యూఢిల్లీ,జూన్9(నేటిప్రస్థానం): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్ని దేశాల దిగుమతులపై 10 శాతం బేస్‌లైన్ టారిఫ్ విధించాడు.. ఈ నేపథ్యంలో జులై 9వ తేదీ మిగతా 2లో..

## ఆర్టీసిని గట్టెక్కించిన ఘనత కాంగ్రెస్‌దే

**గత ప్రభుత్వం వదిలించుకోవాలని చూసింది**

**సూర్యాపేటలో 45 ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన భట్టి**

సూర్యాపేట,జూన్9 (నేటిప్రస్థానం): గతబిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీని పూర్తిగా మిగతా 2లో..

# కేబినేట్ ఆమోదంతోనే..

- నిబంధనల మేరకే కాళేశ్వరం నిర్మాణం
- సిడబ్ల్యూసి, మహారాష్ట్ర అభ్యంతరాలతో మేడిగడ్డకు మార్పు
- సమిష్టి నిర్ణయంతోనే మేడిగడ్డ నిర్మాణం
- అధికారులు, నిపుణులతో చర్చించాకే కార్యాచరణ
- కమిషన్ ముందు హరీష్‌రావు వాగ్మూలం
- ఆధారాలు కూడా సమర్పించానని మీడియాకు వెల్లడి
- మాజీ సీఎం కేసీఆర్‌తో మాజీ మంత్రి హరీష్‌రావు భేటీ
- కమిషన్ విచారణ అంశాలపై ఇరువరి చర్చ

హైదరాబాద్,జూన్9(నేటిప్రస్థానం): మంత్రివర్గం ఆమోదంతోనే అన్ని బ్యారేజీల నిర్మాణం జరిగిందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత సమస్య వల్లే రీడిజైనింగ్ చేసినట్లు కమిషన్‌కు తెలిపినట్లు హరీష్ రావు చెప్పారు. వాప్కోస్ ద్వారా సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్టు స్థలం మారిందని తెలిపారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని మాత్రమే విశ్రాంత ఇంజినీర్లు చెప్పారని హరీష్ రావు తెలిపారు. మాజీ మంత్రి హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసింది. కమిషన్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం హరీష్‌రావు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మిగతా 3లో..



# 8 గంటల పాటు సుదీర్ఘ విచారణ..

- ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావు విచారణ
- విచారణను రికార్డు చేసిన సిట్ అధికారులు
- ట్యాపింగ్‌తో సంబంధం లేదని ప్రభాకర్‌రావు వెల్లడి!?

హైదరాబాద్,జూన్9(నేటిప్రస్థానం): తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావును పోలీసులు ప్రశ్నించారు. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ నేతృత్వంలో విచారణ చేపట్టారు. దాదాపు గంటన్నరగా ప్రభాకర్ రావును దర్యాప్తు బృందం విచారణ చేసి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేస్తోంది. విచారణ ప్రక్రియను మొత్తాన్ని పోలీసులు వీడియో రికార్డింగ్ పెట్టారు. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ విచారణ జరిగింది. పోలీసులు అడిగిన ప్రశ్నలకు ప్రభాకర్ రావు స్పందిస్తున్నారా, ఏ మేరకు సమాధానాలు ఇచ్చారో తెలియాల్సి ఉంది. మిగతా 2లో..



## ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ బయటపెట్టాలి

- ఎందరో కార్యకర్తల ఉసురు పోసుకున్న దుర్మార్గుడు
- జడ్జిలతో సహా ఎందరో ఫోన్లు ట్యాప్‌చేసిన నీచుడు
- ప్రభాకర్‌రావుకు కేసీఆర్ కుటుంబం కౌన్సిలింగ్
- కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్

హైదరాబాద్,జూన్9 (నేటిప్రస్థానం): మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు .. నీచుడు, అతను మిగతా 3లో..

## కమలానగర్ ఆస్తుల రిజిస్ట్రేషన్ న్ పై విధించిన స్టేటస్ కో ఎత్తివేయాలి..

**ఆర్డీవో కు సూచించిన టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్**



నేటి ప్రస్థానం, వనస్థలిపురం: కమలానగర్, ఆంధ్రా కేసరి నగర్ ఆస్తుల రిజిస్ట్రేషన్ పై విధించిన స్టేటస్ కో వెంటనే ఎత్తివేయాలి టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ ఆర్డిఓ సూచించారు. స్థానిక కమలానగర్ లో సోమవారం ఆయన పర్యటించారు. కాలనీ వాసులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.లి కమల నగర్, ఆంధ్రా కేసరి నగర్ లోని ఆస్తుల రిజిస్ట్రేషన్ పై స్టేటస్ కో విధించారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మీ ఆస్తులను ఎవరూ తీసుకెళ్లలేరు.. నిశ్చింతంగా ఉండాలని కాలనీవాసులకు ఆయన భరోసా కల్పించారు. మిగతా 3లో..

నేటి ప్రస్థానం తెలుగు దిన పత్రిక APTEL/2013/54506

# సంపాదకీయం

## స్కూళ్లు తెరిచే వేళ నిర్లక్ష్యం వీడాలి!

మరో రెండు రోజుల్లో పాఠశాలలు తెరవబోతున్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే అన్నట్లుగా పరిస్థితి ఉంది. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు మాత్రం ఎప్పటి లాగేనే ఇప్పటికే ఫిజులు వసేలు చేసేసుకున్నాయి.లక్షల్లో ఫీజలలో విద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయి. తల్లిదండ్రులు ఆందోలనలు గాలిలో కలిసి పోయాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పాలకుల ప్రైవేట్ ఫీజుల దోపిడీని కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం అయ్యాయి. విద్యారంగంలో విప్లవం అంటూ ప్రకటనలు గుప్పిస్తున్నా.. ఆచరణలో మార్పులు మాత్రం కానరావడం లేదు. ఎందుకనో పాలకులు ఎవరు అధికారంలో ఉన్నా విద్యారంగంపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫీజుల దోపిడీపై గళమెత్తుతున్నా పట్టించుకోవడం లేదు. ఫీజుల నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవడం లేదు. కార్పోరేట్ స్కూళ్ల పేరుతో చేస్తున్న దోపిడీ అంతాఇంతా కాదు. బిఆర్ఎస్ హయాంలో తెలంగాణలో కెజి టూ పిజి విద్యకు ప్రణాళిక ప్రకటించినా ఎందుకనో అది పట్టాలకెక్కలేదు. ఎపిలో జగనన్న విద్యా కానుక తప్ప స్కూళ్ల బలోపేతం జరగలేదు. ప్రభుత్వాలు మారి రేవంత్ రెడ్డి, చంద్రబాబులు అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఎక్కడి గొంగళి అక్కడే అన్నచందంగా ఉంది. ఎపిలో టెన్త్ మూల్యాంకనంలో అనేక అవకతవకలు బయటపడ్డాయి. దీనిని బయటకు పెద్దగా పొక్కకుండా మేనేజ్ చేశారు. ఇలా విద్ఆయరంగంలో అవతకవలు మొదలు, ఫీజుల మోత, సౌకర్యాల విషయంలో ప్రభుత్వాలు పెద్దగా దృష్టి సారించడం లేదు. ఇకపోతే పరీక్షల్లో ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీల్లో చదివిన వారు మత్రమే టాపర్స్‌గా నిలుస్తున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో గమనించాలి. దీనివెనక ఏదైనా గూడుపుఠాణి ఉందా అన్నది బయటపెట్టాలి. కార్పోరేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీపై హైదరాబాద్‌లో ఏటా తల్లిదండ్రులు ఆందోళన చేసిన ఫలితం కానరాలేదు. ఏటా ఇది జరుగుతూనే ఉంది. అయినా ఫీజుల దోపిడీ పెరగుతోందే తప్ప ఆగడం లేదు. లెక్కాపత్రం లేకుండా వసూలు చేస్తున్న మొత్తాలతో మధ్యతరగతి ప్రజలు కుదేలవు తున్నారు. నిజానికి తెలంగాణలో కులమతాలకు అతీతంగా విద్యను అందిస్తానని ఆనటి సిఎం కెసిఆర్ పలుమార్లు ప్రకటించారు. సామాన్యుడి నుంచి, రాజకీయనాయకుల, అధికారుల పిల్లలంతా ఒకే విద్యా విధానంలో చదవాలన్న ఆకాంక్షను ప్రకటించారు. కులరహిత హాస్టళ్లు ఉండకూడదని కూడా చెప్పారు. ఇలా కబుర్లు చెప్పి,ప్రజలను నమమించి బురిడీ కొట్టించారు. నిజానికి కామన్ ఎడ్యుకేషన్ అన్నది సమాజాంలో అంతరాలను తొలగిస్తుంది. అది ఎల్‌కెజి నుంచే పిల్లల్లో భేదభావాలు లేకుండా చేస్తుంది. ఇప్పుడున్న స్కూళ్లను చూస్తుంటే ఆర్థికస్థాయిని బట్టి నడుపుతున్నారు. స్కూళ్లను ఇంటిగ్రేడ్ చేస్తామని, కులరహిత హాస్టళ్లు తొలగిస్తామని చెప్పినా..కార్యరూపం దాల్చడం లేదు. కొత్తగా గురుకులాలు, ఉర్దూమీడియం స్కూళ్లు ప్రారంభించడం, కులాలా వారీగా అనేక హాస్టళ్లను కొత్తగా చేపట్టడం వల్ల విద్యారంతంలో సంస్కరణలు అటకెక్కించారనే భావించాలి. ఎపిలో సర్కార్ స్కూళ్లను బాగుచేస్ఆమని, విద్యాదీవెనతతో కిట్లు ఇస్తున్నామని చెప్పారు. ఇకపోతే హైదరాబాద్, తదితర పట్టణాల్లో కార్పోరేట్ స్కూల్ కల్చర్ వచ్చాక క్రీడలను పూర్తిగా విస్మరించారు. కేవలం ఇరుకుగదుల్లో పిల్లలను బందీలను చేశారు. పుస్తకాలను బట్టీ పట్టించడం తప్ప మరోటి వారికి తెలియకుండా చేస్తున్నారు. క్రీడా పోటీలలో పాల్గొన్న విద్యార్థులు ఏక కాలంలో చదువులపై, ఆటలపై దృష్టి సారించలేరు. అటువంటి విద్యార్థులకు ఉన్నత చదువులలో రిజర్వేషన్ సౌకర్యం ఉండాలి. ఉద్యోగాలలో రిజర్వేషన్ల వల్ల క్రీడాకారులకు భవిష్యత్ ఉపాధికి హామీ ఉంటే క్రీడల్లో తమ పిల్లల్ని ప్రోత్సహించే తల్లిదండ్రుల సంఖ్య క్రమంగా పెరగడానికి అవకాశాలు ఉంటాయి. క్రీడలకు సరైన ప్రోత్సహకాలులేక ఎంతోమంది భావిక్రీడాకారులు మట్టిలో మాణిక్యాల వలే మిగిలిపోయారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు కూడా దినసరి కూలీలాగా చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ కాలం వెళ్ళదీస్తున్న ఘటనలు చూస్తూనే ఉన్నాం. అందుకే అన్ని రంగాల్లో విద్యార్థులు విజయాలు సాధించేలా మన విద్యారంగాన్ని తీర్చిదిద్దుకోవాలి. విద్యారంగానికి ప్రభుత్వం కూడా అధిక బడ్జెట్ కేటాయింపులు చేసి వివిధ రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలి. పేదపిల్లలకు కార్పోరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా చదువు, సౌలభ్యాలు, మౌలిక వసతులు కల్పించాలి. దాని వల్లనే కార్పోరేట్ విద్యాసంస్థల పెత్తనాన్ని అడ్డుకోవచ్చు. అందుకు అనుగుణంగా పాఠ్యాంశాలను, కరికులమ్‌ను మార్చాలి. పాఠశాల స్థాయి నుంచి నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం ద్వారా భవిష్యత్తులో సామాజిక మార్పునకు దోహద పడుతుందని రుజువు చేయాలి. అలాగే తమ ప్రతిభ ద్వారా దేశానికి, రాష్ట్రాలకి కీర్తి ప్రతిష్టలు తెచ్చి పెట్టే క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఆయా రాష్ట్రాల ప్రభుత్వాల బాధ్యత. ర్యాంక్‌లు, మార్కులకోసం పోటీపడే ప్రస్తుత కాలంలో ఆటలు ఆడితే పిల్లలు పాడవుతారని, చదువుల్లో వెనకబడతారనే గలిగేలా చేయాలి. గ్రామస్థాయిలో సరైన సదుపాయాలు లేకపోవడం, క్రీడలను ప్రోత్సహించేలా పరికాలు, క్రీడా సామాగ్రి లేకపోవడం, ఆడుకోవడానికి మైదానాలు లేకపోవడం వంటి కారణాల కారణంగా క్రీడారంగం వెనకబడింది. విద్యాసంస్థలు సైతం వీటిని ప్రోత్సహిం చడం లేదు. అన్ని ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వరంగ సంస్థలు, ఎయిడెడ్ సంస్థల్లో క్రీడాంశాలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులకు రిజర్వేషన్ సౌకర్యం వర్తించే విధంగా చూడాలి. ఈ క్రమంలో పాఠశాలలను బలోపేతం చేసి, ప్రైవేట్ ఫీజుల దోపిడీని అరికట్టేలా కఠినచర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రైవేట్ పెత్తనం పోగలదు. విద్యారంగం పురోగతికి ఇదే తక్షణ అవసరమని ప్రభుత్వాలు గుర్తించాలి.

## కొత్తగా విధించిన 10శాతం సుంకాన్ని తగ్గించాలి

మొదటిపేజీ తరువాయి..

నాటికి ఈ పన్నులు అమలులోకి వస్తాని ఏప్రిల్ 2వ తేదీన యూఎస్ ప్రెసిడెంట్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో న్యూఢిల్లీ-వాషింగ్టన్ మధ్య వాణిజ్య ఒప్పందం కొనసాగుతుంది. జూన్ 4వ తేదీన అమెరికా వాణిజ్య ప్రతినిధి బ్రెండన్ లించ్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఢిల్లీకి చేరుకుంది. ఒప్పందాల అంశంపై రెండు దేశాల మధ్య ఐదోసారి ముఖాముఖి చర్చలు జరిగాయి. ఇక, ఈ సందర్భంగా అమెరికా కొత్తగా విధించిన 10 శాతం బేస్‌లైన్ సుంకాన్ని తొలగించడమే కాకుండా.. జూలై 9 నుంచి ప్రతిపాదిత 16 శాతం అదనపు సుంకాన్ని కూడా అమలు చేయకూడదని భారత్ డిమాండ్ చేసింది. అమెరికా ఈ సుంకాలను తొలగించకపోతే, అమెరికన్ వస్తువులపై ప్రతీకార సుంకాలను కొనసాగించే హక్కు కూడా తమకు ఉంటు-ందని ఈ సమావేశంలో భారత ప్రతినిధులు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముందు ఉంచారు. అలాగే, జూన్ 10వ తేదీన కూడా ఢిల్లీలో మరోసారి భారత ప్రతినిధులతో ఈ బృందం సమావేశం కానుంది. కాగా, ఇరు దేశాల మధ్య ఒప్పందాలపై ఒక సీనియర్ అధికారి మాట్లాడుతూ.. అమెరికా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని అన్నారు. ఇటువంటి పరిస్థితిలో, ఏదైనా ఒప్పందం సమతుల్యంగా, ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండాలి అని సూచించారు. అమెరికా కూడా ప్రతిస్పందిస్తే, యూఎస్ వస్తువులకు తన మార్కెట్‌ను మరింతగా తెరవడానికి సిద్ధంగా ఉన్నామని భారత్ సూచించింది.. మా వాణిజ్యం పోటీ-తత్వం కాదు, పరిపూరకమైందని సదరు అధికారి తెలిపారు.

# మంత్రుల శాఖల మార్పు!?



మొదటిపేజీ తరువాయి..

సభల తేదీలను ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీనికితోడు మంత్రివర్గంలో చోటు కోసం యత్నించి విఫలం అయిన వారి నిరసనలపైనా చర్చించనున్నట్లు సమాచారం. రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా చోటు దక్కించుకున్న ముగ్గురికి నేడో, రేపో శాఖలు కేటాయించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆదివారం పొద్దు పోయాక కొత్త మంత్రులకు శాఖలు కేటాయిస్తారనే ప్రచారం సాగింది. సామాజిక మాధ్యమాల్లో వారికి ఏయే శాఖలు కేటాయిస్తారో కూడా ప్రచారం జరిగింది. అయితే ప్రభుత్వం మాత్రం ఆయా మంత్రులకు శాఖల కేటాయింపుపై సోమవారం లేదా మంగళవారం ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలనే కొత్తవారికి ఇచ్చే చాన్స్ ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా ఎవరికీ కేటాయించని శాఖలు చాలా ఉన్నాయి. అవన్నీ కూడా సీఎం వద్దే ఉన్నాయి. వాటిలో విద్య, పురపాలక, హోం, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్, కమర్షియల్ ట్యాక్స్, పశుసంవర్ధకశాఖ, న్యాయ, కార్మిక, మైన్స్ అండ్ జియాలజీ, క్రీడలు యువజన శాఖతో పాటు- మరికొన్ని శాఖలు సీఎం వద్దనే ఉన్నాయి. కాగా గడ్డం వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్లు- కాంగ్రెస్ సీనియర్ నేతల్లో చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి తొలిదశ మంత్రివర్గ కూర్పు సమయంలో శాఖల కేటాయింపుపై హైకమాండ్ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ పూర్తయిన నేపథ్యంలో శాఖల కేటాయింపుపై చర్చ ఊపందుకుంది. దీనిపై అధిష్ఠానంతో చర్చించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీ చేరుకోనున్నారు. మంత్రుల శాఖల పునర్ వ్యవస్థీకరణపై అధిష్ఠానంతో చర్చించనున్నారు. మంత్రుల శాఖల్లో పెద్ద మొత్తంలో మార్పులు, చేర్పులు జరగనున్నట్లు పార్టీలో చర్చ జరుగుతోంది. ఆర్థిక, పౌర సరఫరాలశాఖ మంత్రుల మార్పుపై ఏఐసీసీ అధిష్ఠానంతో సీఎం చర్చించనున్నట్లు- తెలుస్తోంది. మున్సిపల్, విద్యాశాఖ, ఇతర శాఖల కేటాయింపుల పైనా చర్చించే అవకాశముంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కీలకమైన హోంశాఖ ఇచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. శ్రీధర్‌బాబుకు ఐటీతోపాటు ఇతర శాఖలు కేటాయించే అవకాశముంది. ఇదిలావుంటే ఏడాదిన్నర తరవాత విస్తరణతో కొందరు అలకబూనారు. వారిని కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరజాన్ బుజ్జగించారు. రాష్ట్రంలో పది ఉమ్మడి జిల్లాలకు మంత్రివర్గంలో స్థానం లేకుండా పోయిందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి వాపోయారు. ఇప్పటివరకు స్థానం దక్కని ప్రతి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన జిల్లాలకే రెండు, మూడు మంత్రి పదవులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రానికే గుండెకాయలాంటి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలను విస్మరించొద్దని, రాష్ట్ర జనాభాలో ఈ రెండు జిల్లాల్లోనే 47శాతం ఉన్నారని గుర్తుచేశారు. మంత్రిపదవి విషయంలో అధిష్ఠానం తన మొర వినలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మంత్రివర్గ విస్తరణ అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం మల్‌రెడ్డి నివాసానికి వచ్చి మంత్రి పదవి విషయంలో బుజ్జగించారు. మల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కార్యకర్తల డిమాండ్ మేరకే తాను మంత్రి పదవి అడుగుతున్నట్టు చెప్పా రు. కార్యకర్తలు లేకుండా తాము పనిచేయలేమని, పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది తామేనని చెప్పారు. పార్టీ లైన్‌లోనే ఉండి పనిచేస్తానని తెలిపారు. అధిష్ఠానం పొరపాటు చేయవద్దని కోరినట్టు చెప్పారు. పార్టీలో కొత్తగా వచ్చినవారికి పదవులిస్తే ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తలు బాధపడుతున్నారని తెలిపారు. అధిష్ఠానానికి తన గోడును చెప్పేందుకు అవకాశమివ్వాలని టీపీసీసీ అధ్యక్షుడిని కోరినట్టు తెలిపారు. మంత్రి పదవి విషయంలో రాహుల్‌గాంధీ ఏ నిర్ణయం తీసుకున్నా సమ్మతిస్తామని, పార్టీకి నష్టం జరుగుతున్నదని అధిష్ఠానం దృష్టికి తీసుకొచ్చినా దిద్దుబాటు చర్యలు తీసుకోవటం లేదని వాపోయారు. స్థానికంగా కూడా అధికారులు సక్రమంగా పలకడం లేదని, పేరుకే కాంగ్రెస్ ప్రభుత్వమని బీఆర్ఎస్ వాళ్లకే పనులు అవుతున్నాయని కొన్ని నియోజకవర్గాలకు చెందిన నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రివర్గ విస్తరణ జరిగినందున సీఎం రేవంత్ రెడ్డి కొత్తగా మంత్రివర్గంలోకి వచ్చిన ముగ్గురికి శాఖలు కేటాయించడమే కాకుండా, ఇప్పుడున్న మంత్రుల శాఖల మార్పులు, చేర్పులు చేసేందుకు కూడా సిద్ధమైనట్లు విశ్వసనీయ వర్గాలు ద్వారా తెలుస్తోంది. ప్రధానంగా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న, సమర్ధవంతంగా పని చేయలేని, నిఘా వర్గాల నివేదిక, మంత్రుల పనితీరు, పార్టీ నాయకుల అభిప్రాయాలు తదితర అంశాలన్నింటిని పరిగణనలోకి తీసుకుని మార్పులు చేర్పులు చేస్తారని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. గతంలో కేసీఆర్ కేబినెట్‌లో ఎవరికి ఏయే శాఖలు ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం శాఖల కేటాయింపు ఎలా ఉంది. కేటాయించిన శాఖల్లో ఆయా మంత్రులు సమర్ధవంతంగా పని చేస్తున్నారా లేదా తదితర అంశాలు పరిశీలన చేసి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. అయితే కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు దగ్గర నుంచి ఉన్న మంత్రుల శాఖల మార్పులు - చేర్పులు వరకు ఏఐసీసీ తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. దగ్గరల్లో స్థానిక సంస్థల ఎన్నికలు ఉండే అవకాశం ఉండడంతో మార్పులు, చేర్పులు చేయడం ద్వారా నష్టం జరగకుండా కూడా తగు జాగ్రత్త తీసుకుంటారని సమాచారం. సీఎం వద్ద ఎక్కువ శాఖలు ఉండడంతో ఆయన వద్ద నుంచి మూడు, నాలుగు శాఖలు మంత్రులకు ఇచ్చే అవకాశం ఉన్నట్లు ఏఐసీసీ వర్గాలు చెబుతున్నాయి. అన్ని అంశాలు పరిగణనలోకి తీసుకుని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి వారి అనుమతితో రేవంత్ రెడ్డి ఈ రాత్రికి లేదా మంగళవారం ఉదయానికి కానీ స్పష్టత ఇచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి.

## బస్ పాస్‌దారుకుల ఆర్టీసీ షాక్

మొదటిపేజీ తరువాయి..



సోమవారం కీలక నిర్ణయం తీసుకుంది. సాధారణ ప్రజలతోపాటు- స్టూడెంట్ పాస్ ధరలను సైతం పెంచింది. ప్రస్తుతం ఆర్డినరీ బస్ పాస్ నెలకు రూ.1,150 ఉండగా.. దానిని రూ. 1,400కు పెంచింది. అలాగే మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్ పాస్ ధర ప్రస్తుతం రూ.1,300 ఉండగా.. ఆ ధరను రూ.1,600కు పెంచింది. ఇక మెట్రో డీలక్స్ పాస్ రూ.1,450 ఉండగా.. ఆ ధరను రూ.1,800కు పెంచింది. అలాగే గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఏసీ బస్ పాస్ ధరలనూ పెంచుతూ నిర్ణయం తీసుకుంది. కొత్త బస్ పాస్ ధరలు ఈరోజు నుంచే అమల్లోకి వస్తాయని టీజీఎస్ ఆర్టీసీ స్పష్టం చేసింది. ఈ ఛార్జీల పెంపుతో నగరవాసులపై అదనపు భారం పడనుంది. మరోవైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళల కోసం మహాలక్ష్మి పేరుతో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. ఈ పథకం అమలుతో ఆర్టీసీ తీవ్ర నష్టాల బాటలో నడుస్తోందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని మండిపడుతున్నారు. మరోవైపు తమ జీతభత్యాలు పెంచాలంటూ ఆర్టీసీ కార్మికులు గత నెలలో సమ్మెకు పిలుపునిచ్చిన విషయం విదితమే. అయితే ఆర్టీసీ కార్మిక నేతలతో ప్రభుత్వం చర్చలు జరిపింది. దీంతో ఈ సమ్మెను ఆర్టీసీ కార్మికులు తాత్కాలికంగా వాయిదా వేశారు.ఇక అదే సమయంలో ఆర్టీసీ కార్మికుల సమ్మె పిలుపుపై సీఎం రేవంత్ రెడ్డి ఓ కార్యక్రమం వేదికగా స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.లక్షల కోట్ల అప్పులు చేసిందని విమర్శించారు. ఆ అప్పులకు వడ్డీలు చెల్లించడంతోనే తమ ప్రభుత్వానికి వస్తున్న ఆదాయంలో కొంత భాగం వెళ్లిపోతుంద న్నారు. అలాంటి వేళ ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగితే.. పరిస్థితి మరింత కష్టంగా మారుతోందని సీఎం స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో సమ్మెపై పునరాలోచన చేసుకోవాలంటూ ఆర్టీసీ కార్మిక నేతలకు సూచించారు. అలాంటి వేళ.. ప్రభుత్వంతో జరిగిన సమావేశంలో ఏకాభిప్రాయానికి వచ్చిన ఆర్టీసీ కార్మిక నేతలు ఈ సమ్మెను వాయిదా వేసిన సంగతి తెలిసిందే.

## 8 గంటల పాటు సుదీర్ఘ విచారణ..

మొదటిపేజీ తరువాయి..

మొత్తానికి తెలంగాణ పాలిటిక్స్‌ను షేక్ చేసిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితుడు ప్రభాకర్ రావు సిట్ విచారణ ముగిసింది. సోమవారం విచారణకు వచ్చిన ప్రభాకర్ రావును జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సిట్ అధికారులు విచారించారు. దాదాపు ఎనిమిది గంటల పాటు- కేసుకు సంబంధించిన ప్రశ్నలతో ప్రభాకర్ రావును ఉక్కిరి బిక్కిరి చేశారు. ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు సిట్ అధికారులు. మళ్లీ జూన్ 11న విచారణకు రావాలని ప్రభాకర్ రావును ఆదేశించారు సిట్ అధికారులు. మీరు, ప్రణీత్ రావ్, శ్రవణ్ రావు ముగ్గురు తరచుగా ఎందుకు భేటీ- అయ్యేవారు..? శ్రవణ్ రావు ప్రైవేట్ వ్యక్తి అతనికి ఎస్ఐబీతో సంబంధాలే ఏంటి..? అని పోలీసులు ప్రభాకర్ రావును ప్రశ్నించారు. ప్రభాకర్ రావు మాత్రం తన అఫిడవిట్ లోని అంశాలనే తిరిగి చెప్పినట్లు- తెలిసింది. అసలు తనకు ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధమే లేదని.. ఆధారాలు ఉంటే చూపించాలని ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్లనే ఎదురు ప్రశ్నించినట్లు సమాచారం. గత ప్రభుత్వంలో ఎస్ఐబీ చీఫ్‌గా పనిచేసిన సమయంలో ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడినట్లు- ఆయనపై ఆరోపణలున్నాయి. ప్రభాకర్ రావు విచారణతో ఈ కేసులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వస్తాయని సిట్ బృందం భావిస్తోంది. గత ప్రభుత్వంలో ఎవరు చెబితే ట్యాపింగ్ జరిగిందనే అంశంపై, అలాగే ఎంతమంది రాజకీయ, సినీ ప్రముఖులు, న్యాయమూర్తులు, జర్నలిస్టుల ఫోన్లు ట్యాప్ చేశారనే కోణంలో సిట్ ఆయనను విచారించింది. గత ఎన్నికల్లో ప్రతిపక్షాలకు ఆర్థిక సహాయం చేసిన వారి ఫోన్‌లను కూడా ట్యాప్ చేసినట్లు- ప్రభాకర్ రావుపై ఆరోపణలున్నాయి. ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం 2024 మార్చి 10న హైదరాబాద్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు కావడంతో వెలుగులోకి వచ్చింది. 2014 నుంచి 2023 మధ్యకాలంలో, అప్పటి ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, సినీ ప్రముఖులు వంటి అనేకరిపై అక్రమంగా ఫోన్‌లు ట్యాప్ చేయబడ్డాయన్న ఆరోపణలు ఈ కేసుకు కేంద్రబిందువుగా మారాయి. ప్రభాకర్ రావుపై పోలీసు నిఘా విభాగాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడినట్లు, అలాగే అనేక ఫోన్ సంభాషణలను రికార్డు చేసి ప్రభుత్వానికి చేరవర్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయనపై ముఖ్య నిందితుడిగా (%ూ%1) కేసు నమోదైంది.కేసు నమోదు అయ్యే సరికి ప్రభాకర్ రావు ఇప్పటికే అమెరికాలో ఉన్నారు. ఆయన తిరిగి రాకపోవడంతో, పోలీసులు ఆయన పాస్‌పోర్టును రద్దు చేయించారు. విదేశంలో ఉంటున్న ప్రభాకర్ రావు మీద విచారణ జరిపేందుకు ప్రభుత్వం దౌత్య మార్గాన్ని అనుసరించింది. సుప్రీం కోర్టు మే 29న ఇచ్చిన ఆదేశాల ప్రకారం, ఆయనకు ప్రత్యేకంగా వన్-టైమ్ ట్రావెల్ పర్మిట్ జారీ అయింది. ఈ డాక్యుమెంట్ ద్వారా ఆయనకు మూడు రోజుల్లో భారత్‌కు తిరిగిరావాలన్న నిబంధనతో విమాన ప్రయాణం చేసే అవకాశం కల్పించారు.ఈ ఆదేశాల మేరకు ప్రభాకర్ రావు జూన్ 8 రాత్రి 8:20కి ఎమిరేట్స్ విమానంలో దుబాయ్ మీదుగా హైదరాబాద్ చేరుకున్నారు. ఈ ఘటన రాష్ట్ర రాజకీయ వర్గాల్లో ఉత్కంఠను రేకెత్తించింది. ఈ స్థాయిలో ఉన్న ఐజీ ర్యాంకు అధికారి ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరవడం రాష్ట్ర చరిత్రలోనే ఇదే తొలిసారి అని చెబుతున్నారు. ప్రస్తుతం ప్రభాకర్ రావుపై విచారణ కొనసాగుతున్న నేపథ్యంలో, ఆయన నుంచి మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. గతంలో విచారణకు హాజరైన రాధాకిషన్ రావు, భుజంగరావు, ప్రణీత్ రావు లాంటి వ్యక్తుల నుంచి తీసుకున్న సమాచారం ఆధారంగా కేసులో మరిన్ని మలుపులు తిరిగే అవకాశం ఉంది.ప్రభాకర్ రావు ఇప్పటి విచారణలో సహకరించినట్లు సమాచారం.

## ఆర్టీసిని గట్టెక్కించిన ఘనత కాంగ్రెస్‌దే

మొదటిపేజీ తరువాయి..

మూసేయాలని చూసారని, కానీ కాంగ్రెస్ వల్లే ఆర్టీసీ బతికిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గత పాలకులు ఉంటే ఆర్టీసీ ఎప్పుడో



కనుమరుగయ్యేదన్నారు. సూర్యాపేట ఆర్టీసీ డిపోలో 45 ఎలక్ట్రిక్ బస్సులను మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలసి భట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..మహాలక్ష్మి పథకంలో ఆర్టీసీ గట్టెటెక్కిందన్నారు. కాలుష్య రహిత తెలంగాణ లక్ష్యంతో పనిచేస్తున్న ఆర్టీసీకి అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వం ఆర్టీసీని వదిలించుకుని ప్రయత్నం చేసింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆర్టీసీని కాపాడే ప్రయత్నం చేస్తుంది. ఓఆర్ఆర్ పరిధిలో 2,800 ఈవీ బస్సులను తీసుకొచ్చాం. రాష్ట్ర వ్యాప్తంగా ఈవీ బస్సులను దశల వారిగా ప్రవేశపెడతాం. మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా నడుపుతున్నాం. దేశంలో విజయవంతంగా నడిపిన రాష్ట్రం లేదు . 182 కోట్ల జీరో ఉచిత టిక్కెట్లు- ఇచ్చాం. 6088 కోట్ల రూపాయలు మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి చెల్లించాం. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసిని ఆర్థికంగా పరిపుష్టి చేశాం. లేదంటే ఆర్టీసీకి ఆర్థికంగా నిలదొక్కుకునే పరిస్థితి ఉండేది కాదని అన్నారు భట్టి విక్రమార్క. మహాలక్ష్మి పథకం పేరిట ఉచిత ప్రయాణంతో కొందరు ఆందోళన చెందారని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. మహిళలు ఉచిత ప్రయాణం చేసినా ప్రభుత్వం ఆర్టిసికి డబ్బులు చెల్లించిందని అన్నారు. ఆర్టిసిలో ప్రయాణించిన మహిళలకు 182 కోట్ల జీరో టికెట్లు జారీ చేసిందని తెలియజేశారు. ఆర్టిసికి ప్రభుత్వం రూ. 6,088 కోట్లు-చెల్లించిందని, ఆర్టిసి బస్సులు పూర్తి సామర్థంతో నడుస్తున్నాయని చెప్పారు. పూర్తి సామర్థంతో నడుస్తున్నందునే ఆర్టిసి నిలదొక్కుకుందని పేర్కొన్నారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా ఆర్టిసిని ఆధునీకరిస్తున్నామని, ప్రజా ప్రభుత్వం చొరవతోనే ఆర్టిసి లాభాల బాటతో నడుస్తోందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లేకపోతే ఆర్టిసి సంస్థ ఉండేది కాదని, హైదరాబాద్ ను కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఒఆర్ఆర్ లోపల 2,800 బ్యాటరీ బస్సులు తీసుకు వచ్చాం అని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు పద్మావతి , సామెల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ , ఎస్పీ నరసింహా, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు. బస్సులు ప్రారంభించిన తర్వాత బస్సులో మంత్రులు,ఎమ్మెల్యేలు ప్రయాణించారు.

నేటి ప్రస్థానం
తెలుగు దిన పత్రిక
APTEL/2013/54506

# అలకలు.. బుజ్జగింపులు..

మొదటిపేజీ తరువాయి..

అలకబూనుతున్నారు. దీంతో వారిని బుజ్జగించేందుకు హైకమాండ్ సిద్ధమైంది. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తనకు తప్పకుండా మంత్రి పదవి వస్తుందని ఆశించారు. మొదటి నుంచి వచ్చిన



ఊహాగానుల్లోనూ ఆయన పేరు ప్రముఖంగా వినిపించింది. కానీ చివరకు అనూహ్యంగా కాంగ్రెస్ అధిష్టానం వారికి మొండిచేయి చూపింది. దీంతో తీవ్ర నిరాశకు గురయ్యారు విప్ ఆది శ్రీనివాస్ ఆయన అభిమానులు, కాంగ్రెస్ నాయకులు. మంత్రివర్గంలో మున్నూరు కాపులను అస్సలు పట్టించుకోరా అని డిమాండ్ చేస్తున్నారు. అయితే కొండా సురేఖకు మంత్రి పదవి ఇచ్చామని హైకమాండ్ చెబుతున్నట్లు తెలిసింది. కానీ కొండా మురళి మున్నూరు కాపు.. కొండా సురేఖ పద్మశాలి అని హైకమాండ్‌కు నేతలు గుర్తు చేస్తున్నారట. తాజాగా మంత్రివర్గ విస్తరణ జరిగింది. కొత్తగా ముగ్గురు నేతలకు మంత్రి పదవులు దక్కాయి. ఇందులో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, బీసీ కోటాలో వాకిటి శ్రీహారికి మంత్రిగా చాన్స్ దక్కింది. కానీ మంత్రివర్గంలో మున్నూరు కాపులకు చోటు దక్కలేదు. దాంతో మున్నూరు కాపులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నట్టు సమాచారం.. అటు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలో దక్కినంత ప్రాధాన్యత మున్నూరు కాపులకు ఎందుకు ఇవ్వడం లేదని డిమాండ్ వినిపిస్తోంది. ప్రస్తుతం తెలంగాణ బీజేపీ మున్నూరు కాపు లీడర్లకు కొదవలేదు. ఆ పార్టీలో కేంద్రమంత్రి బండి సంజయ్, ఎంపీలు ధర్మపురి అరవింద్, లక్ష్మణ్ లాంటి లీడర్లను చక్రం తిప్పుతున్నారు. అటు బీఆర్ఎస్ పార్టీలోనూ గంగుల కమలాకర్, జోగు రామన్న, పొన్నాల లక్ష్మయ్య, దాస్యం వినయ్ భాస్కర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ లాంటి నేతలకు అగ్ర తాంబూలం దక్కుతోంది. కానీ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో మాత్రం మున్నూరు కాపులను పక్కన పెట్టేశారనే టాక్ వినిపిస్తోంది. ఇదిలా ఉంటే కాంగ్రెస్ పార్టీలో మాత్రం ఇందుకు విరుద్దమైన వాతావరణం కనిపిస్తోంది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో కేకే, వీహెచ్, ఆది శ్రీనివాస్ లాంటి సీనియర్ నేతలు ఉన్నారు. కానీ వీరికి పార్టీ పదవులు, ప్రభుత్వ పదవుల్లో ప్రాధాన్యత దక్కడం లేదు. ఈ నేపథ్యంలోనే తాజా మంత్రివర్గ విస్తరణలో వేముల వాడ ఎమ్మెల్యేకు మంత్రి పదవి దక్కుతుందని మున్నూరు కాపులంతా ఆశించారు. కానీ ఆయన పేరును హైకమాండ్ పక్కన పెట్టేసింది. దాంతో మంత్రివర్గంలో తనకు స్థానం లభించకపోవడంతో వేములవాడ నియోజకవర్గ వ్యాప్తంగా, కాంగ్రెస్ నాయకులు, ఆది శ్రీనివాస్ అభిమానులు సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి పదవి రాకుండా అడ్డుకున్నది ఎవరు.? సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇద్దరు ఆది శ్రీనివాస్ పేరును స్వయంగా ప్రతిపాదించిన కూడా మంత్రి పదవి రాకుండా అడ్డుకున్నారంటూ ఆవేదనను వెళ్ళబోసుకుంటున్నారు. ఢిల్లీపై లాబీయింగ్ చేయలేదని, కులం పేరిట రోడెక్కలేదని, పార్టీకు వ్యతిరేకంగా సభలు పెట్టినందుకు మంత్రి పదవి దక్కలేదంటూ నిప్పులు చెరుగుతున్నారు. అయితే మున్నూరు కాపుల స్వాభిమానానికి జరిగిన ఈ దెబ్బపై ప్రశ్నించవలసిన సమయం వచ్చిందంటూ, మంత్రి పదవికి అన్ని అర్హతలు ఉన్న పోరాట శబ్దం లేకపోతే న్యాయం జరగదా అంటూ పోస్టులు పెడుతున్నారు.మొత్తంమీద బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇలాకాలో మంత్రి పదవి ఇచ్చేందుకు కాంగ్రెస్ అధిష్టానం జంకుతుందనే టాక్ వినిపిస్తోంది. రాష్ట్రంలో 49 లక్షల మున్నూరు కాపులు ఉండగా.. ఒక్క మంత్రి పదవి ఇవ్వరా అంటూ ప్రశ్నిస్తున్నారు. అయితే వచ్చే కేబినెట్ విస్తరణలో అయినా మున్నూరు కాపులకు మంత్రి పదవి కేటాయించాలని కోరుతున్నారు. మంత్రివర్గ విస్తరణలో చోటు– దక్కకపోవడంతో అసంతృప్తిగా ఉన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని సోమవారం మంత్రి శ్రీధర్ బాబు తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధి తొర్రూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు– చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. గడిచిన పది సంవత్సరాలు పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ కార్యకర్తలు, పార్టీని కాపాడిన నేత మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మల్‌రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు అని ఆయన ఆవేదనను పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ఇతర పార్టీ పెద్దలు మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి మాట్లాడారని అన్నారు. ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ నిరుత్సహనికి గురి కాకుడదని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మధ్య భగ్గుమంటున్నారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి రాకపోవడంతో సుదర్శన్ రెడ్డి అనుచరులు ఆందోళనకు దిగారు. బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీ, పదవులకు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. మంగళవారం బోధన్ బందుకు కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. సుదర్శన్ రెడ్డి అనుచరులు రాజీనామా పత్రాలను టిపిసిసి చీప్ మహేష్ కుమార్ గౌడ్ అందజేయడానికి హైదరాబాద్ కు బయలుదేరారు.

# కేబినేట్ ఆమోదంతోనే..

మొదటిపేజీ తరువాయి..

కమిషన్.. హరీష్ రావును ప్రశ్నించింది. సుమారు 45 నిమిషాల పాటు హరీష్‌రావు విచారణ కొనసాగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్‌కు అన్ని ఆధారాలు సమర్పించానని తెలిపారు. మిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన అన్ని ప్రశ్నలకు హరీశ్‌రావు సమాధానం ఇచ్చారు. మొత్తం 20 ప్రశ్నలు అడగ్గా.. ప్రతి ప్రశ్నకు హరీశ్‌రావు ఆధారాలు సమర్పిస్తూ సమాధానం ఇచ్చారు. ప్రధానంగా కాళేశ్వరం కార్పొరేషన్, డిజైన్ల మార్పుపై కమిషన్ హరీశ్‌రావును ప్రశ్నించింది. బ్యారేజీలలో నీళ్లను నింపడం, డిజైన్లు తయారీపై కమిషన్ ప్రశ్నించింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టే మేడిగడ్డ నిర్మాణం జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కమిషన్ ముందు కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌ను హరీశ్‌రావు చూపించారు. కమిషన్ ముందు జీవోలు, డాక్యుమెంట్ ఆధారంగా సమాధానాలు చెప్పిన హరీష్ రావు. ఇరిగేషన్ మంత్రిగా ఎన్ని రోజులు పనిచేశానని హరీశ్‌రావును కమిషన్ ప్రశ్నించింది. జీవో 115 మంత్రుల సబ్ కమిటీ ఎందుకు ఏర్పాటు చేశారు? మంత్రుల సబ్ కమిటీ– ఏ అంశాలపై స్టడీ చేసింది? అని అడగ్గా రైతులకు ఎక్కువ సంఖ్యలో నీళ్లు అందించడానికి అప్పటి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసిందని హరీష్ రావు తెలిపారు..సబ్ కమిటీలో తుమ్మల నాగేశ్వరరావు ఈటల రాజేందర్ హరీష్ రావు ఉన్నారు.సీడబ్ల్యూసీ, రిటైర్డ్ ఇంజనీర్ల సూచనల మేరకు మేడిగడ్డ నిర్మాణం జరిగింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టి... తుమ్మిడిహట్టి వద్ద నుంచి మేడిగడ్డకు మార్చాం. 16 లక్షల కంటే ఎక్కువ ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలంటే... రిజర్వాయర్ల సంఖ్య పెంచాలని,సీడబ్ల్యూసీ సూచనల మేరకే బ్యారేజీలు, రిజర్వాయర్ల సంఖ్య పెంచాం. మేడిగడ్డ నిర్మాణం ఒక్కరి నిర్ణయం కాదు.. మేడిగడ్డ నిర్మాణానికి ముందు మంత్రులు అధికారులు అనేక సార్లు భేటీ– అయ్యారు. వ్యాప్కాస్ సంస్త నివేదికల ఆధారంగా మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీలు నిర్మించాం. మేడిగడ్డ నిర్మించాలని రిటైర్డ్ ఇంజనీర్లు సైతం రిపోర్టులు ఇచ్చారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్, కార్పొరేషణ్ ఏర్పాటు– కేబినెట్ అనుమతులపై హరీష్‌రావును కమిషన్ ప్రశ్నించింది.కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని, నోటి మాటలే కాదు.. ఆధారాలు కూడా సమర్పించానని చెప్పారు. కమిషన్ ఎదుట హాజరై రాజకీయాలు మాట్లాడటం సరికాదని ఆయన అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టను 7 ప్యాకేజీలుగా విభజించి.. గతంలో పనులు చేశారని, తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని ప్రశ్నించారని, మహారాష్ట్రతో జరిపిన చర్చల మినిట్స్‌ను కూడా కమిషన్‌కు అందించానని హరీష్‌రావు తెలిపారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ నిర్మాణానికి.. అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోలేదని..ఈ క్రమంలో తెలంగాణ, మహారాష్ట్ర మధ్య 5, 6 సమావేశాలు జరిగాయని, ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పినట్లు– చెప్పానన్నారు. కేసీఆర్ స్వయంగా ముంబై వెళ్లి అడిగినా ఆ ప్రభుత్వం ఒప్పుకోలేదని చెప్పినట్లు హరీష్‌రావు తెలిపారు. ప్రాజెక్టుకు రుణ సేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, మంత్రి వర్గ ఆమోదం, ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందని కమిషన్‌కు వివరించారు. కేంద్రప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ నుంచి కాకుండా బడ్జెట్ నుంచి నిధులు ఎందుకు కేటాయించారని పీసీ ఘోష్ ప్రశ్నించారు. జలాశయాల నుంచి ఎత్తిపోసిన నీటి వివరాలను అడిగారు. ఆనకట్టల్లో నీరు నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా.. ప్రాజెక్టుల్లో నీటి నిల్వ ఇంజినీర్లు



చూసుకునే అంశమని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్‌రావు వివరించారు. కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాను. అన్ని ఆధారాలు సమర్పించా. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలా సేపు ప్రశ్నించారు. తమ్మిడిహట్టి వద్దే కట్టడానికి అన్ని ప్రయత్నాలు చేశామని చెప్పాను. దీనిపై అనాడే అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రిని కోరాం. మీకు మీరుగా నిర్ణయించుకొని పనులు ప్రారంభిస్తే ఖర్చు వృథాగా మారే అవకాశం ఉందని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఐదారు సమావేశాలు జరిగాయి. కేసీఆరే స్వయంగా మహారాష్ట్ర వెళ్లి.. సీఎం ఫడణవీస్‌కు చెప్పే ప్రయత్నం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం పోయి.. భాజపా ప్రభుత్వం వస్తే.. మళ్లీ సంప్రదించాం. తమ్మిడిహట్టి వద్ద అనుమతించాలని.. ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పాం. ఏడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకోనప్పుడు మేమెలా ఒప్పుకుంటామని మహారాష్ట్ర సీఎం చెప్పారు. ఏడేళ్లు మహారాష్ట్ర, దిల్లీ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా తమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ ఒప్పించడంతో తీవ్రంగా విఫలమయ్యారు. ఈ సమయంలోనే తమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవని సెంట్రల్ వాటర్ కమిషన్ రెండు లేఖలు రాసింది. నీటి లభ్యత తక్కువ ఉందని.. ప్రత్యామ్నాయం చూసుకోవాలని లేఖలో పేర్కొంది. అందుకే ప్రాజెక్టు రీ డిజైన్ చేయాల్సి వచ్చింది. సీడబ్ల్యూసీ నుంచి వచ్చిన మూడు లేఖలు కమిషన్‌కు ఇచ్చాం అని హరీశ్‌రావు అన్నారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌తో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు భేటీ– అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంకు వెళ్లిన హరీష్ రావు.. కేసీఆర్‌ను కలిశారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, హరీష్ రావు ఇచ్చిన సమాధానాలపై కేసీఆర్ ఆరా తీసినట్లు– సమాచారం. ఎల్లుండి కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు కేసీఆర్ హాజరుకానున్న విషయం తెలిసిందే. ఈ సమావేశానికి మాజీ మంత్రి కేటీఆర్ కూడా హాజరైనట్టు– సమాచారం. మరోవైపు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డిలు సైతం ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో సమావేశం అయ్యారు. సోమవారం కాళేశ్వరం కమిషన్ ముందు ఎమ్మెల్యే హరీశ్‌రావు విచారణ ముగిసింది. 40 నిమిషాల పాటు– విచారణ జరగగా.. కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన ప్రశ్నలకు హరీశ్ రావు సమాధానం ఇచ్చారు. కమిషన్ మొత్తం 20 ప్రశ్నలు అడగ్గా.. ప్రతి దానికి హరీశ్ రావు సమాధానం ఇచ్చారు. కాళేశ్వరం కార్పొరేషన్, డిజైన్ల మార్పుపై ప్రధానంగా కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించినట్లు– తెలుస్తోంది. కమిషన్ ముందు కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌ను హరీశ్ రావు చూపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన విచారణలో జూన్ 11న కేసీఆర్ కమిషన్ ముందు హాజరుకానున్నారు. ప్రాజెక్టు ఆరంభం నుంచి తీసుకున్న నిర్ణయాలు, అంచనాలు, అనుబంధ అభివృద్ధి అంశాలపై పూర్తి వివరాలతో సమాధానం ఇచ్చేందుకు కేసీఆర్ సిద్ధంగా ఉన్నట్టు– తెలుస్తోంది.

# మోదీ 11ఏళ్ల పాలన స్వర్ణయుగం

న్యూఢిల్లీ,జూన్9(నేటిప్రస్థానం): ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 11 ఏళ్ల పాలనను స్వర్ణయుగంతో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పోల్చారు. చెక్కుచెదరని సంకల్పం, అవిశ్రాంత కృషి, ప్రజాసేవ పట్ల అంకిత భావంతో కూడిన స్వర్ణయుగంగా మోదీ పాలనను పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం మూడోసారి బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా అమిత్‌షా సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఈ పదకొండేళ్లలో ఆర్థిక పునరుద్ధరణ, సామాజిక న్యాయం, సాంస్కృతిక గౌరవం, జాతీయ భద్రతతో కొత్త శకాన్ని దేశం చూస్తోందని అమిత్‌షా అన్నారు. బలమైన నాయకత్వం, దృఢ సంకల్పం, ప్రజాసేవ చేయాలనే తపన ఉంటే సుపరిపాలన సాధ్యమేనని మోదీ ప్రభుత్వం నిరూపించిందని వివరించారు. 2014లో పరిస్థితిని ప్రస్తావిస్తూ, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పగ్గాలు చేపట్టినప్పుడు దేశంలో విధానపరమైన అచేతన స్థితి, నాయకత్వ కొరత, తారాస్థాయిలో అవినీతి ఉండేదని చెప్పారు. ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా ఉ ఒడేదని, దిశానిర్దేశర లేని పాలన కొనసాగేదని అన్నారు. రైతులు, మహిళలు, వెనుకబడిన తరగతులు, దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతికి మోదీ విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. బుజ్జగింపు విధానాలకు బదులు సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్‌తో దేశాన్ని ముందుకు తీసుకెళ్లారని ప్రశంసించారు. జాతీయ భద్రత పరంగా సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ నక్సలిజం చివరి దశలో ఉందని, జమ్మూకశ్మీర్, ఈశాన్య భారతంలో శాంతిని పునరుద్ధరించామని, ఇండియా ఇప్పుడు ఉగ్రవాదంపై అసాధారణ రీతిలో వ్యవహరిస్తోందని కొనియాడారు. ఉగ్రవాదంపై ఉ క్కుపిడికిలి బిగించిందని, అవసరమైతే శత్రు భూభాగంలోకి చొచ్చుకెళ్లయినా ఉగ్రవాదులను మట్టుబెడుతుందని చెప్పారు. మోదీ 3.0 హయాంలో అభివృద్ధి, స్వయం సమృద్ధి దిశగా దేశం శీఘ్రగతిని పురోగమిస్తోందని, ప్రజల జీవితాల్లో సానుకూల మార్పులు తెచ్చేందుకు ప్రతి రంగంలోనూ మేక్ ఇండియాను నంబర్ వన్ చేసే దిశగా ప్రయాణం కొనసాగుతోందని చెప్పారు.

## కమలానగర్ ఆస్తుల రిజిస్ట్రేషన్ న్ పై విధించిన స్టేటస్ కో ఎత్తివేయాలి..

మొదటిపేజీ తరువాయి..

రిజిస్ట్రేషన్ల నిలిపివేత పై ఆర్డీవోతో మాట్లాడిన మధుయాష్కీ గౌడ్ ఆస్తులు రిజిస్ట్రేషన్ అయ్యేలా తగిన ఆర్డర్ ను విడుదల చేయాలని సూచించారు. అనంతర కమలానగర్ కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ... 40 ఏళ్ల కిందట చేసిన లేఅవుట్లను తమ ఇనాం భూములు అని పేర్కొంటూ.. కొంతమంది కోర్టుకు వెళ్లి, ఇప్పుడు తమవంటే



చెల్లదన్నారు. అనంతరంకాలనీవాసుల ముందే ఆర్డీవో తో మాట్లాడారు. ఏ ప్రాతిపదికన రిజిస్ట్రేషన్ లపై స్టే విధిస్తారని ప్రశ్నించారు. తను కూడా న్యాయవాదినే నని, హైకోర్టు నుంచి నిర్దిష్టమైన ఆదేశాలు లేకుండా ఏ విధంగా రిజిస్ట్రేషన్ లపై స్టేటస్ కో ఇస్తారు అని ప్రశ్నించారు. రిజిస్ట్రేషన్ లపై విధించిన స్టేను వెంటనే ఎత్తివేసేలా ఆర్డర్ ను రూపొందించి విడుదల చేయాలని సూచించారు. కొంతమంది నాయకులు తెర వెనక ఉండి .. ఇలాంటి రిజిస్ట్రేషన్లు నిలిపివేత చర్యలు చేపడతారని.. బ్లాక్ మెయిల్, బెదిరింపులతో వసుళ్ల దందాకు తెర లేపారని తెలిపారు..వాళ్లే స్టేటస్ కో ఇప్పించి.. వారి చుట్టూ తిప్పించుకుంటారని తెలిపారు.అలాంటి వారి చర్యలు సాగవని, అధికారులు ఎవరైనా స్టేటస్ కో అంటూ చట్ట విరుద్ధంగా వ్యవహరించాలని చూస్తే.. తీవ్రంగా స్పందించాల్సి వస్తుందని హెచ్చరించారు.మీ ఆస్తులను ఎవరు స్వాధీనం చేసుకోలేరని... కాలనీవాసుల అంతా నిశ్చింతంగా ఉండాలని పేర్కొన్నారు.

అనారోగ్యంతో మృతి చెందిన కమలానగర్ కాలనీ వాసి పీవీ రమణ రావు మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.అక్కడ కలిసిన సీనియర్ సిటిజన్ అందరికీ ధైర్యం చెప్పారు. ఈకార్యక్రమంలో వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ సామ ప్రభాకర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చెన్నగోని రవీందర్, కమలానగర్ కాలనీ అధ్యక్షులు టీవీ రావు, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, ప్రతినిధి దివాకర్, న్యాయవాది వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, సత్యనారాయణ, పట్లోళ్ల మాధవరెడ్డి, సిరంగి సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ బయటపెట్టాలి

మొదటిపేజీ తరువాయి..

మామూలోడు కాదు, ఎంతో మంది ఉసురుపోసుకున్నాడని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. పథకం ప్రకారమే ప్రభాకర్ రావు లొంగిపోయి సిట్ విచారణకు హాజరయ్యాడన్నారు. అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యిం దని బండి వ్యాఖ్యానించారు. మాలాంటి అనేక మంది కార్యకర్తల ఉ సురుపోసుకున్న వ్యక్తి ప్రభాకర రావు అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ విచారణలో మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలని బండి సంజయ్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పథకం మేరకే లొంగి పోయారని కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సిట్ విచారణలో ఆయన ఇచ్చిన వాంగ్మూలాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభాకర్‌రావుకు కేసీఆర్ కుటుంబంతో అమెరికాలో కౌన్సిలింగ్ పూర్తయిందని అందుకే ఆయన లొంగిపోయారని చెప్పారు. కాంగ్రెస్, భాజపా, భారాస నేతల ఫోన్లు ట్యాప్ చేశారని విమర్శించారు. జడ్జిల ఫోన్లు కూడా ట్యాప్ చేసిన ఘనుడు ప్రభాకర్‌రావు అన్నారు. ఎవరి ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాలి. ఫోన్ ట్యాప్ చేసి ఏం చేశారు? ఆడియోలు ఎవరికి పంపారు? ట్యాపింగ్ ఆడియోలను అడ్డుపెట్టుకొని ఎవరిని బెదిరించారు అన్న విషయాలు బయటకు రావాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. కాంగ్రెస్ వచ్చాక ఒక్క అవినీతి కేసు విచారణ ముందుకు సాగలేదు. ప్రభాకర్‌రావు, సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఎందుకంటే సీఎం రేవంత్ రెడ్డిపైనే కాదు...నాతోపాటు– కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు, జడ్జీల ఫోన్లను కూడా ప్రభాకర్ రావు ట్యాప్ చేసిన ఘనడు. ప్రభాకర్ రావు వల్ల అనేక మంది జీవితాలు నాశనమైనయ్. ఎన్నో కుటుంబాలు రోడ్డునపడ్డాయ్. భార్యాభర్తలు మాట్లాడుకున్న సంభాషణలను కూడా ట్యాప్ చేసిన నీచుడు.. ఆయన వల్ల భార్యాభర్తలు ఫోన్లో మాట్లాడుకోలేని దుస్థితిని కల్పించారుఎవరి ఆదేశం మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్న బండి సంజయ్.. ఫోన్ ట్యాపింగ్ చేశాక వాటిని ఏం చేశారు? ట్యాపింగ్ ఆడియోలను ఎవరికి పంపారు.. ఆ ఆడియోలను అడ్డుపెట్టుకుని ఎవరెవరిని బెదిరించారు? అన్నవి బహిర్గతం కావాలని బండి సంజయ్ అన్నారు. కోర్టు నిబంధనలకు లోబడే ప్రభాకర్ రావుపై కఠిన చర్యలు తీసుకోవాలని.. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోందని..18 నెలల పాలనలో ఏ ఒక్క అవినీతి కేసులో కూడా విచారణ ముందుకు సాగలేదని బండి విమర్శించారు. ఇకనైనా కోర్టులో గట్టిగా వాదనలు విన్పించాలని, ప్రభాకర్ రావు సహా ఆయన వెనుకున్న సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని బండి సంజయ్ అభిప్రాయ పడ్డారు. ఇలా ఉండగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల ఫోన్లు టాప్ చేసినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రణీత్ రావు వ్యవహారం అనేక మలుపులు తిరుగుతోంది. ఫోన్ ట్యాపింగ్‌లో ప్రణీత్‌కు అండగా ఉన్నారంటున్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికా వెళ్లి చాలా కాలం అక్కడే ఉండిపోయారు. ఇప్పుడు సుప్రీం ఆదేశాలతో హైదరాబాద్ వచ్చి సిట్ విచారణకు హాజరయ్యారు. ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే తాను సమాచారాన్ని ధ్వంసం చేశానని ప్రణీత్‌రావు వెల్లడించిన సంగతి తెలిసిందే. కాగా, 2018 నుంచే తెలంగాణలో అక్రమ ట్యాపింగ్ దందా మొదలైనట్లు పోలీసులు గుర్తించారు. కాగా, మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలెజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు బంధువే ప్రణీత్ రావు. ప్రణీత్ కెరీర్‌లో అడుగడుగునా ప్రభాకర్ రావు అండగా ఉన్నట్లు– తెలుస్తోంది.

నేటి ప్రస్థానం
తెలుగు దిన పత్రిక
APTEL/2013/54506

# నేటి షైనింగ్ స్టార్స్..రేపటి డైమెండ్ స్టార్స్..

**సమాజ పురోగతికి విద్య దోహదం..**

**విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే మార్గదర్శకులు..**

**విద్యార్థుల ఆశయ సాధనకు ప్రభుత్వం ఆసరా...**

**వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్.**

విజయవాడ,జూన్9 : పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనపరచిన నేటి షైనింగ్ స్టార్స్..రేపటి డైమెండ్ స్టార్స్‌గా ఎదగాలని సమాజ పురోగతికి విద్య ఎంతో దోహదపడుతుందని, విద్యార్థుల ఆశయ సాధనకు ప్రభుత్వం ఆసరా ఉంటుందని, ఉపాధ్యాయులు మార్గదర్శకులై విద్యార్థుల కలల సాకారానికి కృషి చేయాలని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు.పదవ తరగతి ఇంటర్ మీడియేట్ -2025 పరీక్ష ఫలితాలలో అసాధారణ ప్రతిభ కనపరచిన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించేందుకు నిర్వహించిన షైనింగ్ స్టార్స్ అవార్డుల కార్యక్రమం సోమవారం నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరైన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ, ప్రభుత్వ విప్, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, బొండా ఉమామహేశ్వరరావు, యార్లగడ్డ వెంకట్రావ్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, మున్సిపల్ కమీషనర్ హెచ్‌యం ధ్యాన చంద్ర లు పాల్గొని విద్యార్థులకు అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వినూత్న పథకాలతో విద్యార్థులకు చదువుపట్ల మరింత ఉత్సాహం ఆసక్తిని కలిగించే విధంగా అనేక పథకాలను ప్రవేశ పెట్టారన్నారు. ముఖ్యంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బోజన పథకం, డా. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర వంటి పథకాలు ఉన్నాయన్నారు. రాష్ట్రాన్ని క్వాంటమ్ ర్యాలీగా కొత్త కొత్త ఆవిష్కరణలతో కేంద్రంగా చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. కేంద్రం నుండి డిజిటల్ ఇండియా, మేకింగ్ ఇండియా వంటి కార్యక్రమాలతో సహకారం అందిస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) కేంద్రంగా చేయాలని 500లకు పైగా స్టార్టప్‌లను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గత ప్రభుత్వాలు పాఠశాల, కళాశాల విద్యను నిర్వీర్యం చేశాయన్నారు. కొత్త కొత్త పథకాలతో విద్యార్థులకు చదువు పట్ల మరింత ఉత్సాహం, ఆసక్తిని కలిగించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌లు వినూత్న పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. విద్యార్థులు ఇదే ప్రతిభను కొనసాగిస్తూ భవిష్యత్‌ను తీర్చిదిద్దుకోవాలన్నారు. ఐఏఎస్‌లను స్ఫూర్తిగా తీసుకుని పాలసీ మేకింగ్‌లో భాగస్వాములు కావాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కలల సాకారమైన స్వర్ణాంధ్ర -2047, వికసిత్ భారత్ నిర్మాణంలో భాగంగా మన దేశం ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందే కల సాకారంలో భాగస్వాములు కావాలన్నారు. విద్యార్థులు అన్ని విషయాలలోను అవగాహన కల్పించుకుని సమాజ వికాసానికి పాటుపడాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సమయాన్ని సద్వినియోగం చేసుకుని చదువుపై దృష్టి పెట్టి దేశంలోనే




రాష్ట్రాన్ని, ప్రపంచంలోనే మన దేశాన్ని అగ్ర భాగాన నిల్పడంలో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్ మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను మరింత ప్రోత్సహించి ఊతమిచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది వినూత్నంగా "షైనింగ్ స్టార్స్" పేరుతో అవార్డులను ప్రాధానం చేయడం అభినందనీయమన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రత్యేక అవసరాలు గల ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసి వారిలోనూ వారి తల్లిదండ్రులలో ఆత్మవిశ్వాసం నింపి గౌరవ భావం కలిగించడం జరిగిందన్నారు. విద్యార్థులలో ప్రతిభతో పాటు పట్టుదల ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాలైన అధిరోహించవచ్చునన్నారు. దివంగత మాజీ రాష్ట్రపతి ఏ.పి.జె అబ్దుల్ కలామ్ లాంటి వారి విజయ గాధలు విద్యార్థులలో స్ఫూర్తిని నింపుతాయన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి వారి ఉజ్వల భవిష్యత్‌కు ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా నిలవాలన్నారు. విద్యార్థుల విజయాల వెనుక ఉపాధ్యాయుల కృషి, నిబద్ధత ఎంతో గొప్పదన్నారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో ఉన్న అపోహలను తొలగిస్తూ, సమాన అవకాశాలు లభిస్తే ఎవరికైనా విజయం సాధించడం సాధ్యమేనని షైనింగ్ స్టార్స్ విద్యార్థులు నిరూపించారు. "ఇది కేవలం ప్రారంభమేనని... విద్యార్థులు తమ ప్రయాణాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆసరా ద్వారా విద్యార్థులు ఉన్నత విద్య కోసం అడుగులు వేయాలన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అనేక సదుపాయాలు, వసతులు కల్పిస్తోందన్నారు. పాఠశాల విద్య నుండి ఉన్నత విద్య వరకు ఆర్థికంగా సహకారం అందించేలా పలు పథకాలను అమలు చేస్తుందన్నారు. వీటిని ఉపయోగించుకుని ఆకాశమే హద్దుగా చేసుకుని కలలను సహకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కోరారు. సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విద్యా రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కేజీ నుండి పీజీ వరకు ప్రణాళికతో సంస్కరణలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. విద్యా సంస్థలలో స్టార్ రేటింగ్‌ను అమలు చేసి మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం స్కిల్ డవలప్‌మెంట్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని దేశంలోనే స్కిల్ సెన్సెస్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. షైనింగ్ అవార్డులు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని మరింత పెంచుతుందని ఉన్నత విద్యను చదవాలన్న లక్ష్యాన్ని ప్రేరేపిస్తుందన్నారు. తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందన్నారు. గతంలో విద్య రంగం మూడవ స్థానంలో ఉంటే గత పాలకుల విధానాల వలన 19వ స్థానానికి దిగజారిపోయిందన్నారు. రాష్ట్రాన్ని నాలెడ్జ్ హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గాడితప్పిన విద్య వ్యవస్థను దారిలో పెట్టేందుకు విద్య శాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం పరిశోధనాత్మక దృష్టితో ఆలోచన చేయాలన్నారు. సృజనాత్మక ఆలోచనలతో ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా ఎదిగేందుకు ఉపాధ్యాయుల ప్రోత్సహం అవసరమన్నారు. రాష్ట్ర ఘనతను దేశ విదేశాలలో చాటి చెప్పే విధంగా విద్యార్థులు మేదో సంపదను పెంచుకుని ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్ళాలన్నారు. అనంతరం ఫలితాలలో అత్యుతమ ప్రతిభ కనపరచి షైనింగ్ స్టార్స్ అవార్డులకు ఎంపికైన 131 మంది పదవ తరగతి విద్యార్థులు, 43 మంది ఇంటర్ మీడియట్ విద్యార్థులకు 20 వేల రూపాయల నగదు, షీల్డ్, ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థుల మార్కులు సాధించడం వెనుక అహర్నిశలు కృషి చేసిన ఆయా పాఠశాలల ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి యు.వి. సుబ్బారావు, సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట డైరెక్టర్ జి. ఉమామహేశ్వరరావు, షైనింగ్ స్టార్స్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహిళలను కించపరిచిన వారికి శిక్ష పడాల్సిందే

మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ

అమరావతి,జూన్9 : అమరావతి మహిళలను కించపరిచిన వారికి శిక్ష పడాల్సిందే అని ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. సాక్షి మీడియాలో రాజధాని మహిళలపై చేసిన వ్యాఖ్యలను ఎవరూ సమర్థించరని పేర్కొన్నారు. అమరావతికి కులం, మతం ఆపాదించడం సరికాదన్నారు. ఇక్కడి ఆడవాళ్లు ఏం తప్పు చేశారని ప్రశ్నించారు. రాజధాని కోసం భూములు ఇవ్వడమే వాళ్లు చేసిన తప్పా?అని నిలదీశారు. వాక్ స్వాతంత్య్రం పేరుతో మహిళలను నోటికొచ్చినట్లు- మాట్లాడితే ఊరుకునేది లేదు. అమరావతి రైతులు సాక్షి మీడియాను ఏమైనా అన్నారా? వాళ్లు మళ్లీ రోడ్డెక్కే పరిస్థితిని సాక్షి మీడియా కల్పించింది. అమరావతి గురించి తప్పుగా మాట్లాడటం కొమ్మినేనికి కొత్తేం కాదు. గతంలోనూ అనేకసార్లు ఇలాగే చేశారు. మహిళలను కించపరిచిన కొమ్మినేని శ్రీనివాసరావులో పశ్చాత్తాపం లేదు. ఇంతవరకు మహిళలకు క్షమాపణ కూడా చెప్పలేదని రాయపాటి శైలజ అన్నారు.

# అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈలు ఏర్పాటు

### రెండు నెల్లోల వాట్సాప్ ద్వారా ఇక అన్ని సేవలు
### స్వర్ణాంధ్ర కార్యాలయాలను ప్రారంభించిన చంద్రబాబు
### శరవేగంగా రహదారుల నిర్మాణం
### జూలై నెలాఖరుకు ఆటంకాలు తొలిగించాలి
### రహదారుల నిర్మాణపై సమీక్షలో సిఎం చంద్రబాబు

అమరావతి,జూన్9 : రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో చిన్న, మధ్యతరహా పరిశ్రమలు...ఎంఎస్ఎంఈలు ఏర్పాటు- చేస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సేవారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. స్వర్ణాంధ్ర కార్యాలయాలను సచివాలయం నుంచి ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 175 నియోజకవర్గాల స్వర్ణాంధ్ర కార్యాలయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడువర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ప్రపంచంలో యువత ఎక్కువగా ఉన్న దేశం ఇండియా అని అన్నారు. బ్రాండింగ్ అనేది ఇప్పుడు చాలా ముఖ్యమని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో స్వచ్ఛాంధ్రను అమలు చేస్తున్నామని తెలిపారు. డీప్ టెక్‌తో టెక్నలజీ బాగా పెరిగిందన్నారు. వాట్సప్ గవర్నెన్స్‌తో ఆన్‌లైన్ సేవలు అందుతున్నాయని తెలిపారు. రెండు నెలల్లో అన్ని సర్వీస్‌లు వాట్సప్‌లో ఉంటాయని వెల్లడించారు. రాబోయే రోజుల్లో డేటా నాలెడ్జి, టూల్స్ అన్ని రెడీగా ఉంటాయని అన్నారు. టెక్నాలజీ అనేదీ ఫ్యాషన్ కాదు.. గేమ్ ఛేంజర్ అని తెలిపారు. పేదరికం లేని ఏపీని తయారు చేస్తామని.. అందుకే పీ4 కార్యక్రమం తీసుకువచ్చామని అన్నారు. ఆదాయం పెరగాలని ఆరోగ్యం, ఆనందం ఉండాలని ఆకాంక్షించారు. 26 జిల్లాల్లో యాక్షన్ ప్లాన్ విజన్ డాక్యుమెంట్ తయారైనట్లు- తెలిపారు. 26 జిల్లాల్లో రోడ్ మ్యాప్ మండలాల వారీగా కూడా యాక్షన్ ఎ÷-లాన్ సిద్ధమైనట్లు- చెప్పారు. కొన్ని నియోజకవర్గాల్లో పరిస్థితి ఒక్కోలా ఉంటుందన్నారు. కొన్ని నియోజకవర్గాల్లో వ్యవసాయం తక్కువ, ఉద్యానవన పంటలు ఎక్కువ ఉంటాయన్నారు. మరొకొన్ని జిల్లాల్లో ఆక్వా, డైరీ ఇలా అందుబాటు-లో ఉన్న వాటిని ఉపయోగించుకోవాలని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతీ నియోజకవర్గంలో అనుకూలమైన సర్వీస్ సెక్టార్‌కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. హాస్పిటల్, టూరిజం ఇలా అన్ని రంగాలపై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడించారు. సేవారంగం నుంచి మనకు 6.3 శాతం ఆదాయమే వస్తోందని,



దానిని విస్తరిస్తే ఆదాయం పెరుగుతుందని తెలిపారు. టెక్నాలజీ అనేది గేమ్ ఛేంజర్. భవిష్యత్‌లో అదే కీలకం. భవిష్యత్‌లో యుద్ధాలు కూడా డ్రోన్లతోనే జరుగుతాయి. ఈ నెలలోనే తల్లికి వందనం అమలు చేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు అమలు చేస్తాం. దీపం-2 కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తాం. 21 దేవాలయాల్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేశాం. సంక్షేమం, అభివృద్ధిని సమతూకం చేసుకుంటూ ముందుకెళ్తున్నాం. విధ్వంసం నుంచి అభివృద్ధి దిశగా తీసుకెళ్తామని ప్రజలకు హామీ ఇచ్చాం. పీ-4 కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తాం. అభివృద్ధి అనేది అన్ని ప్రాంతాల్లో సమాంతరంగా జరగాలి. తలసరి ఆదాయంలో విశాఖ ముందుంటే.. శ్రీకాకుళం వెనకబడింది. తలసరి ఆదాయాన్ని ఏటా బెంచ్‌మార్క్ కింద సమీక్ష చేస్తాం. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ప్రాజెక్టు సకాలంలో పూర్తి కాకపోవడం వల్ల డయాఫ్రం వాల్ ఖర్చు రెండున్నర రెట్లు పెరిగింది. అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టు. విశాఖను ముంబయిలా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నాం. విశాఖ నగరానికి అనేక పరిశ్రమలు, ఐటీ- సంస్థలు వస్తున్నాయి. విశాఖ రైల్వే జోన్ పనులు ప్రారంభం అవుతున్నాయి. పోలవరం-బనకచర్ల అనుసంధానం చేస్తాం. తిరుపతిని కూడా అనేక విధాలుగా అభివృద్ధి చేస్తాం. ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యేలా కూటమి నేతలు ప్రయత్నించాలి. క్షేత్ర స్థాయిలో చూస్తేనే ప్రాజెక్టు పరిస్థితి ఏంటో తెలుస్తుందని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో శరవేగంగా రహదారుల నిర్మాణం జరగాలని ఇసెం చంద్రబాబు అన్నారు. జూలై నెలాఖరుకు ఆటంకాలు తొలిగించాలని అధికారులకు సూచించారు. ఈ ఏడాది 1,040 కి.మీ జాతీయ రహదారుల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జాతీయ రహదారులు, రాష్ట్రంలో రోడ్లపై సీఎం చంద్రబాబు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న, త్వరలో నిర్మించ తలపెట్టిన అన్ని రాష్ట్ర, జాతీయ రహదారుల ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ, అటవీ, వన్యప్రాణి క్లియరెన్స్ సమస్యలు జూలై నెలాఖరుకు పరిష్కరించాలని అన్నారు. ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా రాష్ట్రంలో రహదారుల నిర్మాణం వేగవంతంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. వివిధ రహదారి ప్రాజెక్టుల పురోగతిని ఈ సందర్భంగా సీఎం పరిశీలించారు. నిర్ణీత కాలవ్యవధికి మించి ఆలస్యమైన ప్రాజెక్టుల కాంట్రాక్ట్ సంస్థలపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ఏ రహదారి నిర్మాణమూ ఆలస్యం కాకూడదని స్పష్టం చేశారు. ఎన్‌హెచ్ఏఐ, ఎంఓఆర్టీహెచ్ కింద రూ.11,325 కోట్లతో 770 కి.మీ రహదారులు గత ఆర్థిక సంవత్సరంలో నిర్మాణం పూర్తి చేసినట్లు- ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. రూ.20,067 కోట్ల విలువైన 1,040 కి.మీ. రహదారి పనులు పూర్తి కావాలని సూచించారు. 1,307 కి.మీ పొడవైన అత్యంత రద్దీ కలిగిన 18 రహదారుల డీపీఆర్ రూపొందించాలని సమావేశంలో నిర్ణయించారు. మిగిలిన 8,893 కి.మీ.పొడవైన 242 రహదారుల ఫ్రీ విజబిలిటీ- అధ్యయనాన్ని రెండు విడతల్లో చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సీఎం సూచనల మేరకు అదనంగా యలమంచిలి - గాజువాక, గాజులమండ్యం శ్రీసిటీ రహదారుల్ని కూడా పీపీపీ విధానంలో అభివృద్ధి జరుగనుంది.

# టెన్త్, ఇంటర్‌లో ఉత్తమ ప్రభకు అవార్డులు

### రాష్ట్రవ్యాప్తంగా ఎంపికచేసిన విద్యార్థులకు అందచేత
### మట్టిలో మాణిక్యాలని పొగిడిన మంత్రి అనిత

విజయవాడ,జూన్9 : రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు- విద్యాసంస్థల్లో టెన్త్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 4,168 మంది విద్యార్థులను షైనింగ్ స్టార్స్ అవార్డుల పేరుతో సత్కరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా అన్ని జిల్లాల్లో ఉత్తమ




అత్యుత్తమ కనబరిచిన విద్యార్థులకు సోమవారం ఈ అవార్డులతో సత్కరించారు. విజయనగరం జిల్లాలో షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానం కార్యక్రమంలో హోంమంత్రి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో టెన్త్, ఇంటర్ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులను ప్రదానం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని హోంమంత్రి అనిత కొనియాడారు. విద్యాశాఖ మంత్రి లోకేష్ షైనింగ్ స్టార్స్ పేరుతో విద్యార్థులకు అవార్డులు ప్రదానం చేయడం చాలా సంతోషమన్నారు. విద్య.. విలువలు నేర్పుతుందన్నారు. విద్య విలువలు నేర్పుతుంది అనే పదానికి నిదర్శనం అశోక్ గజపతిరాజు అని అన్నారు. పిల్లల కోసం తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు చేస్తారని.. పిల్లలు విజయం వెనుక తల్లిదండ్రుల కృషి ఎంతో ఉంటు-ందన్నారు. పిల్లలకు చదువే భవిష్యత్తు, చదువే పెట్టుబడి అని చెప్పుకొచ్చారు. ప్రతీ విద్యార్థి లక్ష్యం దిశగా ముందుకు వెళ్ళాలని తెలిపారు. విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పిల్లలకు నడవడిక చాలా ముఖ్యమని.. పిల్లలు జాగ్రత్తగా ఉండాలని హోంమంత్రి అని సూచించారు.అటు విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జిల్లా స్థాయి ఉత్తమ విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డ్స్ ప్రదానం చేశారు. షైనింగ్ స్టార్స్ అవార్డ్స్‌కు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు, ఎమ్మెల్యే బోండా ఉమా, కలెక్టర్ లక్ష్మీశ, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, మున్సిపల్ కమిషనర్ ధ్యాన్ చంద్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా టెన్త్ , ఇంటర్‌లో ఉత్తీర్ణ మార్పులు సంపాదించిన విద్యార్థులకు అవార్డ్స్ అందజేశారు. టెన్త్‌లో ఉత్తీర్ణత మార్కులు వచ్చిన 131 మందికి, ఇంటర్‌లో ఉత్తీర్ణత పొందిన 43 మంది విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డ్స్‌ను ప్రదానం చేశారు. ఉత్తీర్ణత పొందిన విద్యార్థులకు రూ.20,000 వేలు పారితోషకం, మెడల్, ప్రశంసా పత్రాన్ని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు, ఎమ్మెల్యే బోండా ఉమ, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అందజేశారు. విశాఖలో షైనింగ్ స్టార్స్ అవార్డ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 121 మంది విద్యార్థులకు అవార్డులను ప్రదానం చేశారు. పాఠశాల విద్యా శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ.. విద్యార్థులు విజయాన్ని కాదు ఫెయిల్యూర్స్ కూడా తెలుసుకోవాలని.. అప్పుడు మనల్ని మనం సరి చేసుకోగలమన్నారు. ఏ విద్యార్థి తనని తాను తక్కువుగా చూసుకోకూడదని.. అది వారి ఎదుగుదలకు సమస్యగా మారకూడదని ఎంపీ అన్నారు. నేటి విద్యార్థులే దేశానికే రాష్ట్రానికి అవసరమైన మానవ వనరులు అని మంత్రి బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఐఏఎస్, ఐపీఎస్, ఇంజనీర్, డాక్టర్లే కాకుండా మంచి ఉద్యోగం చేసి కుటు-ంబానికి సమాజానికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో విద్యా వ్యవస్థ పడిపోయిందని, మరల ఉన్నత స్థాయికి వస్తుందని షైనింగ్ స్టార్స్‌ను ఇక్కడ చూస్తుంటే అర్థమవుతోందని మంత్రి డోలా వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విప్ గణబాబు, గండి బాబ్జీ , జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ హాజరయ్యారు.

# కొత్తగా వెయ్యి అంగన్‌వాడీలు

- **అంగన్‌వాడీల్లో చిన్నారుల ప్రవేశం**
- **జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకోవాలి**
- **కలెక్టర్లకు మంత్రి సీతక్క ఆదేశాలు**

హైదరాబాద్,జూన్9(నేటిప్రస్థానం): అంగన్వాడీలు ఈనెల 11న తెరుచుకోనున్నాయని, అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండని కలెక్టర్లకు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనాల్లోకి మార్చండని సూచించారు. కొత్తగా వెయ్యి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నామని, వాటికి కావాల్సిన స్థలాలను సేకరించండని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యునిఫామ్‌లను మహిళా సంఘాలచే కుట్టిస్తున్నామని, పాఠశాల తెరిచే రోజు విద్యార్థులందరికి యునిఫామ్‌లు పంపిణీ చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు. సచివాలయంలో మంత్రి సీతక్క, సీఎస్ రామకృష్ణారావు ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళా సంఘాలచే సోలార్ ప్లాంట్స్‌పెట్రోల్ బంక్స్ ఏర్పాటు-, నూతన మహిళ సభ్యుల గుర్తింపు, కిశోర బాలికలు-దివ్యాంగులు-వయోధిక మహిళా సంఘాల ఏర్పాటు-, ఇందిరమ్మ మహిళా శక్తి భవనాల నిర్మాణ పనుల పురోగతి, మహిళా సంఘాలచే ప్రభుత్వ పాఠశాలల స్కూల్ యునిఫామ్‌ల సరఫరా తదితర అంశాలపై మంత్రి సీతక్క సమీక్ష నిర్వహిచారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... 'కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్షంతో కలెక్టర్లు పనిచేయాలి. తెలంగాణ రైజింగ్ 2047 సాకారం కావాలంటే మహిళా సంఘాలను బలోపేతం చేయాలి. మహిళా సంఘాలచే సోలార్ ఎ÷-లాంట్లు-,



పెట్రోల్ బంకులు ఏర్పాటు- చేయించేలా కలెక్టర్లు కృషి చేయాలి. అక్టోబర్ 2న సోలార్ ఎ÷-లాంట్లు- ప్రారంభించే లక్ష్యంతో కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి. ఇప్పటికే జిల్లాల వారిగా సోలార్ ఇనస్టాలేషన్ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. వారితో సమన్వయం చేసుకుని సోలార్ ఎ÷-లాంట్ల పనులు ప్రారంభించాలని అన్నారు. '22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణ పనులను నవంబర్ లోపు పూర్తి చేయాలి. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు పేద పిల్లలు వస్తారు. అంగన్వాడీలు, ప్రభుత్వ బడులు బాగుంటేనే తెలంగాణ బాగుంటు-ంది. వాటి ప్రభావం తెలంగాణ భవిష్యత్తు మీద ఉంటుంది. కాబట్టి వాటిపై స్పెషల్ ఫోకస్ పెట్టండి. ప్రభుత్వ పాఠశాల విద్యార్దులకు యునిఫామ్‌లను మహిళా సంఘాలచే కుట్టిస్తున్నాము. ఈ విద్యా సంవ్సరానికి సంబంధించి 90 శాతం యునిఫామ్ కుట్టు- పనులు పూర్తయ్యాయి. పాఠశాల తెరిచే రోజు విద్యార్దులందరికి యునిఫామ్‌లను పంపిణి చేస్తాం. గతంలో స్కూల్లు స్టార్ట్ అయిన ఆరు నెలల తర్వాత యునిఫామ్‌లు అందేవి. అంగన్వాడీలు ఈనెల 11న తెరుచుకోనున్నాయి. అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండి. ప్రైవేటు-, ప్లే స్కూల్లకు దీటు-గా అంగన్వాడీలను తీర్చిదిద్దండి. శిధిలావస్తలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనాల్లోకి మార్చండి. కొత్తగా వేయి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నాం, వాటికి కావాల్సిన స్థలాలను సేకరించండి' అని మంత్రి కలెక్టర్లకు సూచించారు. అత్యంత పేదరికంలో ఉన్నవాళ్లు, మారుమూల ప్రాంత మహిళలు, ఎస్టీ మహిళలు ఇంకా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ)ల్లో తక్కువగా ఉన్నారు. ప్రైవేటు- వడ్డీ వ్యాపారుల చేతిలో పేదల మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. అందుకే అర్హులైన ప్రతి మహిళా ఎస్‌హెచ్‌జీలో ఉండేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. దివ్యాంగుల ధృవీకరణ పత్రాల కోసం 38 ఆసుపత్రుల్లో పరీక్షలు నిర్వహిస్తున్నాం. సకాలంలో దివ్యాంగులకు ధృవీకరణ పత్రాలు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి' అని మంత్రి సీతక్క కలెక్టర్లను ఆదేశించారు.